శ్రీభాష్యకార కుసుమం-4

శ్రీమన్నారాయణుడు స్వయంగా ఉపదేశించిన
పాంచరాత్రాగమాంతర్గత

# శ్రీ కపింజల సంహిత

తెలుగు తాత్పర్యంతో



తాత్పర్య రచన
డా. నల్లంతిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు
విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు

గాయత్రీ ప్రచురణలు దేవుని అల్వాల, హైదరాబాద్-10

**శ్రీ భాష్యకార కుసుమం-5**

శ్రీమన్నారాయణుడు స్వయంగా ఉపదేశించిన

పాంచరాత్రాగమాంతర్గత

# శ్రీకపింజల సంహిత

## తెలుగు తాత్పర్యంతో


తాత్పర్య రచన

**డా. నల్లంతిగళ్ లక్ష్మీ నరసింహాచార్య**



**గాయత్రీ ప్రచురణలు**

దేవుని అల్వాల, హైదరాబాద్-50010

# Sree Kapinjala Samhita

Trasl. by Dr. N.L.Narasimha charya

# శ్రీ కపింజల సంహిత

తెలుగు తాత్పర్యంతో


ప్రతులు :- 300 మాత్రమే

ప్రథమ ముద్రణ: జయ సంవత్సర శ్రవణ ద్వాదశి ( సెప్టెంబర్ 14)

వెల: - రూ. 350 లు మాత్రమే

ప్రాప్తి స్థానం : శ్రీమతి ఎన్ రంగనాయకమ్మ గారు

7-1-110, రెడ్డి ఎన్‌క్లేవ్, దేవుని అల్వాల,

హైదరాబాద్-500010

సెల్: 9247355355, 9704168678

ముఖ చిత్రం, ముద్రణ:

నేరెళ్ళ వేణు గోపాలాచార్య

భీం రావ్ కాలనీ, పాత అల్వాల. హైదరాబాద్

సెల్: 9440547660

# శ్రీ కపింజల సంహిత

## విషయ సూచిక


| క్ర.సం. అధ్యా. | విషయము | పేజి |
|---|---|---|
| 1. ప్రథమాధ్యాయము | తంత్రపారంగత కీర్తనము | 1 |
| 2. ద్వితీయాధ్యాయము | ఆచార్య లక్షణము | 6 |
| 3. తృతీయాధ్యాయము | వైష్ణవ సమయము | 11 |
| 4. చతుర్థాధ్యాయము | సమయాచారములు | 16 |
| 5. పంచమాధ్యాయము | నక్షత్ర, దివసాదుల తెల్పుట | 20 |
| 6. షష్ఠాధ్యాయము | శకునములను పరీక్షించుట | 24 |
| 7. సప్తమాధ్యాయము | భూమి లక్షణములు | 28 |
| 8. అష్టమాధ్యాయము | భూ సంగ్రహణము | 30 |
| 9. నవమాధ్యాయము | గ్రామ విన్యాసము | 34 |
| 10. దశమాధ్యాయము | ఆలయ నిర్మాణము | 39 |
| 11. ఏకాదశాధ్యాయము | ప్రతిమాలక్షణము | 58 |
| 12. ద్వాదశాధ్యాయము | ప్రతిష్ఠా లక్షణము | 68 |
| 13. త్రయోదశాధ్యాయము | స్నపన విధి | 94 |
| 14. చతుర్దశాధ్యాయము | సాధక స్నానవిధి | 103 |
| 15. పంచదశాధ్యాయము | అర్చనావిధి | 106 |
| 16. షోడశాధ్యాయము | అగ్నికార్యవిధి | 116 |
| 17. సప్తదశాధ్యాయము | నిత్యోత్సవ విధి | 123 |
| 18. అష్టాదశాధ్యాయము | హవిర్లక్షణము | 127 |
| 19. ఏకోనవింశాధ్యాయము | ద్రవ్య శుద్ధి | 134 |

| | | |
|---|---|---|
| 20. వింశాధ్యాయము | పుష్పవిధానము | 137 |
| 21. ఏకవింశాధ్యాయము | అంకురార్పణ విధి | 141 |
| 22. ద్వా వింశాధ్యాయము | ధ్వజారోహణ విధి | 145 |
| 23. త్రయోవింశాధ్యాయము | ఉత్సవ విధి | 156 |
| 24. చతుర్వింశాధ్యాయము | పుష్పయాగ విధి | 168 |
| 25. పంచ వింశాధ్యాయము | మంత్రకోశ విధి | 178 |
| 26. షడ్వింశాధ్యాయము | జీర్ణోద్ధార విధి | 183 |
| 27. సప్తవింశాధ్యాయము | ముద్రా లక్షణము | 193 |
| 28. అష్ట వింశాధ్యాయము | స్నాపన విధి | 202 |
| 29. ఏకోన త్రింశాధ్యాయము | పూరణ విధి | 206 |
| 30. త్రింశాధ్యాయము | పత్రచ్ఛేద విధి | 209 |
| 31. ఏక త్రింశాధ్యాయము | ప్రాయశ్చిత్త విధి | 212 |
| 32. ద్వా త్రింశాధ్యాయము | పవిత్రారోపణ విధి | 223 |
| 33. అనుబంధము 1 | కొన్ని ముద్రలు | 237 |
| 34. అనుబంధము 2 | స్నపన కలశ కోష్ఠాలు | 253 |
| 35. అనుబంధము 3 | స్వస్తికాది మండలాలు | 261 |
| 34. అనుబంధము 4 | కొన్ని పదాల వివరణ | 265 |
| 34. అనుబంధము 5 | విశేషాలు | 269 |
| 34. అనుబంధము 6 | తూనికలు | 274 |

శ్రీమత్పాంచరాత్రదివ్యాగమాంతర్గత

# కపింజలసంహితా

## ప్రథమోఽధ్యాయః

## తంత్రపారంగతకీర్తనమ్

*మేరు పర్వతంపై తపస్సు చేసికొంటూ ఉన్న కపింజల మహర్షి దగ్గరకు కాశ్యపుడనే ముని వచ్చి, "స్వామీ! నేను సమస్త శాస్త్రాలుఅధ్యయనం చేసినాను కాని, భగవచ్ఛాస్త్రమని ప్రసిద్ధిచెందిన పాంచరాత్రాగమసంహితను అధ్యయనం చేయలేదు. కావున కరుణించి, పాంచరాత్రాగమమంటే ఏమిటి? దాని భేదాలెన్ని? మొదలైన విషయాలనన్నిటిని అనుగ్రహింపుమని ప్రార్థిస్తే, కపింజలమహర్షి ఈ అధ్యాయంలో వాటిని తెల్పినాడు.*

**మేరుశృంగే మహాపుణ్యే నానారత్నోపశోభితే ।**
***సిద్ధవిద్యాధరాకీర్ణే బహుగంధర్వశోభితే ॥ 1***
**నానాదేవసమాకీర్ణే గజసింహసమావృతే ।**
***యక్షకిన్నరనాగాఢ్యే బహూదకసమావృతే ॥ 2***
**కదలీ చూత పున్నాగ దేవదారు సమావృతే ।**
**భృంగషండసమాకీర్ణే సువర్ణద్రుమమండితే ॥ 3**
**పద్మషండసమాకీర్ణే కాంచనస్థలశోభితే ।**

అస్మద్గురుభ్యో నమః శ్రీ యాదగిరి లక్ష్మీ నృసింహ పరబ్రహ్మణే నమః

## ప్రథమాధ్యాయము

పరమ పవిత్రమైన మేరుపర్వతంపై అనేక విధములైన రత్నాలుంటాయి. ఆ పర్వతంపై సిద్ధులు, విద్యాధరులు, గంధర్వులు మొదలైన దేవతలు నివసిస్తూ ఉంటారు. యక్షులు, కింనరులు మొదలైన ఉపదేవతలు కూడా ఉంటారు. దానిపై ఏనుగులు, సింహాలూ ఉన్నాయి. అచ్చట జలం సమృద్ధిగా ఉన్నందువల్ల, అరటి చెట్లు, మామిడి చెట్లు, పున్నాగాలు, దేవ దారువువంటి మహావృక్షాలున్నాయి. అక్కడ ఉన్న సరస్సులలో అనేకపద్మాలున్నందువల్ల, వాటివాసనకై తుమ్మెదలనేకం గుమిగూడియున్నాయి. 1-4

***తస్మిన్ దేశే సుఖాసీనమ్ ఉదయాదిత్యసన్నిభమ్ ॥ 4***
**కపింజలం మునిశ్రేష్ఠం సర్వవిద్యావిశారదమ్ ।**

**వేద వేదాంగతత్వజ్ఞమ్ ఆత్మజ్ఞాన పరాయణమ్ ॥ 5**
**వేదార్థవేదినం విప్రం వాసుదేవపరాయణమ్ ।**
**వినయేనోపసంగమ్య కాశ్యపో వదతాం వరః ॥ 6**

అట్టి మేరుపర్వతంపై కపింజలుడనే మహాముని సుఖంగా కూర్చొనియున్నాడు. అతనిశరీరకాంతి బాలభాస్కరుని వలె ఉంది. అతడు సర్వవిద్యా విశారదుడు. సమస్తవేదాలు, వేదాంగాలూ చక్కగా తెలిసినవాడు. ఆత్మజ్ఞాన పరాయణుడు, వేదార్థమూ తెలిసినవాడు. అతడు సదా శ్రీమన్నారాయణుని స్మరిస్తూ ఉంటాడు. 5,6

**ప్రణమ్య శిరసా భూమౌ పప్రచ్ఛేదం జగద్ధితమ్ ।**
**ఋగ్యజుస్సామ వేదాశ్చ న్యాయశాస్త్రాదికాః కలాః ॥ 7**
**కపింజల మహాప్రాజ్ఞ! శ్రుతాః పూర్వం మయా-నఘాః ।**
**న శ్రుతం పాంచరాత్రాఖ్యం శాస్త్రం విష్ణుముఖోత్థితమ్ ॥ 8**
**శ్రోతుమిచ్ఛామి విప్రేంద్ర! సాకారోపాసనం మహత్ ।**
**తచ్ఛాస్త్రం విస్తరేణైవ వక్తుమర్హసి మేఽనఘ ॥ 9**

అట్టి మహర్షి దగ్గరకు **కాశ్యపుడనే** ముని వినయ విధేయతలతో వచ్చి, సాష్టాంగంగా నమస్కరించి, లోకహితంకొరకు ఈ విధంగా అడిగినాడు.

మహర్షీ! ఋగ్యజుఃసామ వేదాలను, తర్కం మొదలైన శాస్త్రాలను, అనేకమైన కళలను అభ్యసించినాను కాని శ్రీమన్నారాయణుడే స్వయంగా బోధించిన పాంచరాత్ర శాస్త్రాన్ని మాత్రం వినలేదు. ఆ శాస్త్రంవల్ల పరమాత్మయొక్క సాకారోపాసనయందు శ్రద్ధ కల్గుతుంది. అట్టి శాస్త్రాన్ని విపులంగా నాకు చెప్పుమని కాశ్యపుడడిగినాడు. 7-9

**కపింజల ఉవాచ**

**సాధు సాధు మహాప్రాజ్ఞ! కాశ్యప! ద్విజసత్తమ! ।**
**అష్టోత్తరశతం భేదం శాస్త్రస్యాస్య స్వరూపతః ॥ 10**
**మృకండుతనయో మహ్యమ్ అవదత్పూర్వకే యుగే ।**
**శ్రుతం చైవం మయా తస్మాత్సారముద్ధృత్య వక్ష్యతే ॥ 11**
**బుద్ధినా హృద్య తే తంత్రం సాధు సాధు శృణు ద్విజ ।**

అప్పుడు కపింజలమహర్షి ఇట్లు చెప్పసాగినాడు. కాశ్యపమునీ! నీవు చక్కటి ప్రశ్న వేసినావు. ఈ పాంచరాత్రాగమ శాస్త్రం 108 భేదాలతో ఉన్నట్లు, మార్కండేయ

మహర్షి చెప్పినాడు.వాటిలో సారభూతమైన ఆగమ సంహితను నీకు చెప్తున్నాను. వినుమని అన్నాడు10,11

కాశ్యప ఉవాచ

కథం భిన్నాని తంత్రాణి నామధేయాని కాని తత్ ॥ 12

వక్తుమర్హసి విప్రేంద్ర! యది తుష్టోఽసి మే ప్రభో! ।

అప్పుడు కాశ్యపుడిట్లడిగినాడు. మహర్షీ! ఆగమసంహితలు ఏయేవిధంగా ఉన్నాయి. వాటి పేర్లేమి? అనే విషయాన్ని అనుగ్రహించి తెల్పుడని కోరినాడు. 12,13

శ్రీ కపింజల ఉవాచ

ఆచార్యా బహవో జ్ఞేయాస్తంత్రాణాం చ పృథక్ పృథక్ ॥ 13

తస్మాద్భేదా బహుప్రోక్తా నామధేయాని కథ్యతే ।

భిన్న తంత్ర నామసంకీర్తనమ్

ఆద్యం సనత్కుమారం చ చతుర్మూర్తిశ్చ సంహితా ॥ 14

నారదీయం చ కపిలం వారాహం శౌనకం తథా ।

పద్మ పుష్కర హైరణ్యం పారాశర్యం నృకేసరీ ॥ 15

కాశ్యపాగస్త్యకపిల యాజ్ఞ్యవల్క్యాత్రిసంభవమ్ ।

విష్ణు సిద్ధాంత తిలక జయసాత్త్వతసంహితాః ॥ 16

శ్రీ పుష్కర మహాలక్ష్మీ కుశలానంత పావనాః ।

గార్గ్యం బోధాయనం తంత్రం ఆనందాఖ్యం చ శంబరమ్ ॥ 17

పంచప్రశ్నం శ్రియఃప్రశ్నం ప్రహ్లాదం నళకూబరమ్ ।

మూలమౌశనసం తంత్రం మార్కండేయమతః పరమ్ ॥ 18

మాయావైభవికం వ్యాసం వాసిష్ఠం జైమినం తథా ।

నారాయణం చ బ్రహ్మోక్తం వైఖానసమతః పరమ్ ॥ 19

వీరమాంగళికం చైవ తథా వై పారమేశ్వరమ్ ।

జయోత్తరం చ శాండిల్యం మారీచం చ తతః పరమ్ ॥ 20

పంచతత్వం మహాజ్ఞానం వైజయంతం చ వైభవమ్ ।

విష్వక్సేనం తథా తార్క్ష్యం పార్వతం భూమిసంహితా ॥ 21

సనకం చ సనందం చ విశ్వామిత్రం తథాఽఽంగిరమ్ ।
ఐంద్రం దూర్వాసతంత్రం చ కౌబేరం వారుణం తథా ॥ 22
పావకం పవనం చైవ యామ్యం తు వసుసంహితా ।
మౌద్గలం రోమశం చైవ మైత్రేయం మాత్స్యమేవ చ ॥ 23
బ్రహ్మాండం చాపి కౌమారం పద్మకూర్మే తథైవ చ ।
వామనం పూరుషం లైంగ్యం శాతాతపమతః పరమ్ ॥ 24
దత్తాత్రేయం తథాజ్ఞానం భారద్వాజం చ గౌతమమ్ ।
ముకుందం జామదగ్న్యం చ వాసుదేవం సుబోధకమ్ ॥ 25
మేరుగంగాచ సత్యోక్తం గాంధర్వగణసంహితా ।
నారదోత్తరవిజ్ఞానం గజేంద్ర మనుసంహితాః ॥ 26
పౌలస్త్యం పులహం తంత్రం మాయాతంత్రమతః పరమ్ ।
విహగేంద్ర మహాతంత్రం పురుషోత్తమమేవ చ ॥ 27
ఏతాని నామధేయాని అష్టోత్తరశతానిచ ।
ఇత్యేవం కీర్తితం విప్ర! మార్కండేయేన మే పురా ॥ 28
అన్యతంత్రేషు సర్వేషు సంక్షేపాద్వక్ష్యతేఽధునా ।

కపింజల మహర్షి ఇట్లు చెప్పసాగినాడు. పాంచరాత్రాగమ సంహితలను చాలా మంది ఆచార్యులు చెప్పినందువల్ల, సంహితలు అనేకభేదాలలో కనిపిస్తున్నాయి. ఆ పాంచరాత్రాగమ సంహితల పేర్లు ఇవి.14 1.సనత్కుమార సంహిత, 2.చతుర్మూర్తి సంహిత , 3.నారదీయము, 4.కపిలము, 5.వారాహము, 6.శౌనకము, 7.పాద్మము, 8.పౌష్కరము, 9.హిరణ్యగర్భము, 10.పారాశర్యము, 11.నారసింహము 12. కాశ్యపము, 13.అగస్త్య, 14.కాపిల, 15.యాజ్ఞవల్క్య, 16.ఆత్రేయ, 17.విష్ణు, 18.విష్ణుసిద్ధాంత, 19.విష్ణుతిలక, 20.జయాఖ్య, 21.సాత్త్వత, 22.శ్రీ, 23.పుష్కల, 24.మహాలక్ష్మి, 25.కుశల, 26.అనంత, 27.పావన, 28.గార్గ్య, 29.బోధాయన, 30.ఆనంద, 31.శాబర, 32.పంచ ప్రశ్న, 33.శ్రీప్రశ్న, 34.ప్రహ్లాద, 35.నలకూబర, 36.మూల, 37.ఔశనస, 38.మార్కండేయ, 39.మాయావైభవిక, 40.వ్యాస, 41.వాసిష్ఠ, 42.జైమినీయ, 43.నారాయణ, 44.బ్రహ్మ. 45.బ్రహ్మోక్త, 46.వైఖానస, 47.వీర 48. మాండలిక, 49.పారమేశ్వర, 50.జయోత్తర, 51.శాండిల్య, 52.మరీచి, 53.పంచతత్త్వ, 54.మహాజ్ఞాన, 55.వైజయంతీ, 56.వైభవ, 57.విష్వక్సేన, 58.తార్క్ష్య,

59.పార్వత, 60.భూమి, 61.సనక, 62.సనందన, 63.విశ్వామిత్ర, 64.ఆంగిరస, 65.ఐంద్ర, 66.దూర్వాస, 67.కుబేర, 68.వారుణ,69.పావక, 70.పవన 71యామ్య,72.వసు, 73.మౌద్గల్య, 74.రోమశ, 75.మైత్రేయ, 76.మత్స్య, 77.బ్రహ్మాండ, 78.కుమార, 79.పద్మోద్భవ, 80.కూర్మ, 81.వామన, 82.పురుష, 83.లైంగ్య, 84.శాతాతప, 85.దత్తాత్రేయ, 86.జ్ఞానార్ణవ, 87.భారద్వాజ, 88.గౌతమేయ, 89.ముకుంద, 90.జామదగ్న్య, 91.వాసుదేవ, 92.సుబోధక, 93.మేరు, 94.గంగా, 95.సత్య, 96.గాంధర్వ, 97.గణ 98.నారదోత్తర, 99.విజ్ఞాన. 100.గజేంద్ర, 101.మను. 102.పౌలస్త్య, 103.పులహ, 104.మాయా తంత్ర, 105.విహగేంద్ర, 106.మహాతంత్ర, పురుషోత్తమసంహిత మొదలైనవి (కపింజలం కలుపుకొంటే) అష్టోత్తరశతసంహితలు. ఈ విషయమంతా నాకు మార్కండేయ మహర్షి తెలిపినాడు. ప్రస్తుతం దీనిలోఉన్న విషయాన్ని సంక్షిప్తంగా చెప్తున్నానని అన్నాదు. 15-29

**కాశ్యప ఉవాచ**

**కర్షణాది ప్రతిష్ఠాంతం సాకారస్యార్చనం కథమ్ ॥ 29**
**పంచరాత్రస్య శబ్దస్య కశ్చార్థః ప్రతిపాదితః ।**
**తత్సర్వం విస్తరేణైవ వక్తుమర్హసి సువ్రత! ॥ 30**

అప్పుడు కాశ్యపుడు ఇట్లడిగినాడు. మహర్షీ! కర్షణం (ఆలయ నిర్మాణం చేపట్టినప్పుడు భూమిని దున్ని చదును చేయడం) వంటి పనులనేవిధంగా చేయాలి? సాకారుడైన పరమాత్మను ఏ విధంగా అర్చించాలి? పాంచరాత్ర పదముయొక్క అర్థమేమి? మొదలైన విషయాలన్నీ వివరించి చెప్పుమని ప్రార్థించినాడు. 30

**శ్రీ కపింజల ఉవాచ**

**అథ వక్ష్యామి విప్రేంద్ర! పంచరాత్రార్థముత్తమమ్ ।**

**పంచరాత్ర శబ్దార్థః**

**పృథివ్యాదీని భూతాని గుణాః పంచ మహామతే! ॥ 31**
**రాత్రయో జంతవః ప్రోక్తాః సర్వశాస్త్రేషు నిశ్చితాః ।**
**తద్భోగాద్వినివృత్తిస్తు పాంచరాత్రమితి స్మృతమ్ ॥ 32**

అప్పుడు కపింజల మహర్షి ఇట్లు చెప్పసాగినాడు. మహామతీ! పృథివి మొదలైన తత్త్వాలు ఐదు (పంచ). ప్రాణులను సమస్తశాస్త్రాలు రాత్రులుగా పేర్కొంటున్నాయి. అందువల్ల పంచభూతాత్మకమైన ప్రాణులందున్న రాత్రిరూపమైన ఐహికభోగానుభవాన్ని తొలగించేదే ఈ పాంచరాత్ర శాస్త్రము. 31,32

కర్షణాదిక్రియాస్సర్వాః ప్రవక్ష్యామి సమాహితః ।
ఆచార్యం వరయేతూర్వం తతః కర్మాణి కారయేత్ ॥ 33

ఇతి శ్రీ పాంచరాత్రే కపింజలసంహితాయాం
తంత్రపారంగతకీర్తనం నామ ప్రథమోఽధ్యాయః

ఇక నీవడిగినట్లు కర్షణాది క్రియలన్నీ వివరించి చెప్తాను. ఈ కర్మలనాచరించుటకు ముందు యజమాని,సరియైన ఆచార్యుణ్ణి ఎన్నుకొని, అతనిచే ఆలయమునకు సంబంధించిన పనులన్నీ చేయించుకోవలెను. 33

పాంచరాత్రాగమానికి చెందిన కపింజలసంహితయందు ప్రథమాధ్యాయము సమాప్తము

## ద్వితీయోఽధ్యాయః

## ఆచార్యలక్షణమ్

ఈ అధ్యాయంలో సద్వైష్ణవుడెట్లుండాలి? అతని దగ్గర వైష్ణవ దీక్ష తీసికోవాలని, శిష్యుడు వస్తే, ఆచార్యుడతనికి వైష్ణవ దీక్షనేవిధంగా అనుగ్రహింపవలెనో మొదలైన విషయాలను వివరించి తెల్పినాడు.

శ్రీ కపింజల ఉవాచ

ఆచార్యలక్షణం వక్ష్యే సమాసాచ్ఛృణు సువ్రత ।
బ్రాహ్మణం యోగసంసిద్ధం నియతం బ్రహ్మవాదినమ్ ॥ 1

ఆత్మజ్ఞానపరం శాంతం నారాయణపరాయణమ్ ।
జగదుత్పత్తి తత్త్వజ్ఞం స్థితిసంహార వేదినమ్ ॥ 2

శ్రద్ధాస్తిక్యయుతం సౌమ్యం సర్వతంత్రార్థకోవిదమ్ ।
ప్రతిష్ఠాతంత్రకుశలమనాచారేషు నిస్స్పృహమ్ ॥ 3

వ్యవసాయం సుశీలజ్ఞం కృతహస్తం విచక్షణమ్ ।
చతుర్విధస్థానవిదమ్ ఆశ్రమాచారతత్పరమ్ ॥ 4

శ్రేష్ఠవంశసముద్భూతం శ్రౌతస్మార్తక్రియాపరమ్ ।
వేదవేదాంగతత్వజ్ఞం శ్రౌతపావకతత్పరమ్ ॥ 5

సర్వలక్షణసంపన్నం సర్వావయవశోభితమ్ ।
యువానం కోమలం దాంతం ఋతుగామిం ద్విజోత్తమమ్ ॥ 6

**ఏభిరేవ గుణైర్యుక్తమాచార్యం వరయేత్సుధీః ।**
**సన్న్యాసినం వనప్రస్థం బ్రహ్మచారిణమేవ చ ॥ 7**

**దీక్షితం భగవద్భక్తం సమయాచారతత్పరమ్ ।**
**ఆచార్యలక్షణం ప్రోక్తం దీక్షాం తు వదతః శృణు ॥ 8**

కపింజల మహర్షి ఈ విధంగా చెప్పసాగినాడు. సువ్రతా! ఇక నీకు ఆచార్యుని లక్షణాన్ని వివరించి చెప్తాను. విను. ఆచార్యుడు సద్బ్రాహ్మణుడైయుండాలి. అతడు యోగములందు నేర్పరియైయుండాలి. ఎల్లప్పుడు పరమాత్మవిషయాలను చెప్పేవాడు కావాలి. అతడు ఆత్మజ్ఞానియై, పరమశాంతుడై, ఎల్లప్పుడు శ్రీమన్నారాయణుని స్మరిస్తూ ఉండాలి. జగదుత్పత్తి, స్థితి, లయాలు అతనికి తెలిసియుండాలి. ఆస్తికుడై, శ్రద్ధకలిగి, సౌమ్యుడై సమస్త ఆగమాలు తెలిసినవాడైయుండాలి. భగవత్ప్రతిష్ఠావిధి తెలిసినవాడై, సదాచార సంపన్నులయెడ ఆదరం కలిగి, అనాచారులయెడ స్పృహలేనివాడై ఉండాలి. 1.కుంభ 2.మండల 3.అగ్ని4.బింబంలోని పరమాత్మయొక్క ఆరాధనావిధి చక్కగా తెలిసినవాడై,ఆశ్రమాచార తత్పరుడై ఉండాలి. ఉన్నత (బ్రాహ్మణ) వంశంలో జన్మించి, శ్రౌత, స్మార్త క్రియలను ఆచరిస్తూ, శ్రౌతాదియాగపరుడై యుండవలెను. ఎట్టి అవయవలోపం లేక, సర్వ లక్షణసంపన్నుడై యుండవలెను. యువకుడు, కోమల స్వభావం కలవాడు, నిగ్రహపరుడు, తన భార్యదగ్గరికైనా, ఋతుకాలంలోనే వెళ్ళేవాడు కావలెను. ఇంకా అతడు దీక్షితుడై, భగవద్భక్తుడై, వైష్ణవసమయాచారములను చక్కగా అనుష్ఠించువాడు కావలెను. ఇట్టి గుణాలు ఆచార్యునికి ఉండవలెను. 1-8

**దీక్షాస్థల నిర్దేశః**

**నదీతీరేషు తీర్థేషు గ్రామేషు నగరేషు చ ।**
**పర్వతేషు ప్రశస్తేషు దేవతాయతనేషు చ ॥ 9**

**పుణ్యోద్యానేషు రమ్యేషు గోష్ఠే శుద్ధగృహేఽపి వా ।**

**మండపనిర్మాణ విధిః**

**మంటపం కారయేద్ధీమాన్ చతురశ్రం సువిస్తరమ్ ॥ 10**

ఇక వైష్ణవదీక్షను స్వీకరించుటకు తగిన దీక్షాస్థలం నదీతీరమైనా, పుణ్య తీర్థమైనా కావలెను. గ్రామంలోను, నగరంలోను వైష్ణవదీక్షనివ్వవచ్చును. పవిత్రమైన ఉద్యాన వనాలు, లేక గోవులుండే ప్రాంతాన్నైనా, దీక్షాస్థలంగా ఎన్నుకోవాలి. 9,10

**చతుర్ద్వార సమాయుక్తం చతుస్తోరణభూషితమ్ ।**
**దర్భమాలాపరిక్షిప్తం పుష్పమాల్యోపశోభితమ్ ॥ 11**
**ముక్తాదామైస్సువిస్తారమ్ అష్ట దిగ్గజ సంయుతమ్ ।**
**దర్పణోదరసంకాశం ఋత్విగ్విప్రగణైర్యుతమ్ ॥ 12**
**మంగళాంకుర సంయుక్తం ద్వారకుంభోపశోభితమ్ ।**

దీక్షతీసికొనే స్థలంలో తొలుత మండపాన్ని నిర్మించాలి. దాన్ని దర్భల మాలలచేత, పుష్ప మాలలచేత, ముత్యాల మాలలచేత అలంకరించాలి. మండపానికి ఎనిమిది దిక్కులలో ఏనుగులు (బొమ్మలు) ఉండాలి. మండపద్వారాలకు ఇరువైపుల ద్వారకుంభాలుండాలి. 11-13

**తస్య మధ్యే లిఖేద్విద్వాన్ మండలం లక్షణాన్వితమ్ ॥ 13**

**మండల భేదాః**

**భద్రకం స్వస్తికం వాఽపి చక్రాబ్జం చేతరం తు వా ।**
**సూత్రపాతం తతః కృత్వా లిఖేచ్చక్రమనుత్తమమ్ ॥ 14**
**చక్రస్య మూలమంత్రేణ తతశ్శంఖం నిఖాతయేత్**
**తతశ్చ వలయాన్యష్టౌ లిఖిత్వా దేశికోత్తమః ॥ 15**

ఆ మండపంలో సలక్షణమైన మండలాన్ని వేయాలి. అది భద్రకము, స్వస్తికము, చక్రాబ్జ మండలము, లేక ఇతర(మహేంద్రాది)మండలాలలో ఏదైనా కావచ్చును. మండలానికి దారం పట్టి, ఇరువైపుల చక్రమంత్రంతో శంఖ, చక్రములను, దానిచుట్టు ఎనిమిది వలయాలను లిఖింపవలెను. 14,15

**కర్ణికావలయం పూర్వం మధ్యక్షేత్రం తదేవ తు ।**
**దళాంతవలయాంతం వా నాభిక్షేత్రం తదేవ తు ॥ 16**
**త్రిభాగీకృత్య నాభిస్తు సూత్రపాతేన మంత్రవిత్ ।**
**తత్కేసరాంతవలయం పూర్వభాగే సమాలిఖేత్ ॥ 17**
**నాభిక్షేత్రం బహిః పశ్చాత్ నాభిరేఖాత్రయం లిఖేత్ ।**
**అరక్షేత్రాంతవలయం నాభ్యక్షక్షేత్రయా సమమ్ ॥ 18**
**నేమిక్షేత్రాంతవలయమక్షక్షేత్రసమం భవేత్ ।**

**ఏవం తు వలయాన్యష్టౌ లిఖిత్వా మునిసత్తమ! ॥ 19**

**పీతం రక్తం తథా శుక్లం శ్యామం కృష్ణం న్యసేచ్చ వై ।**

**పంచవర్ణైస్తు కర్తవ్యం చిత్రవర్ణేన పూరయేత్ ॥ 20**

చక్రాబ్జ మండలానికి తొలుత కర్ణికా వలయాన్ని వేయాలి. అదియే మండల మధ్యభాగము. దాని తరువాత దళాంతముగా, లేక వలయాంతముగా ఉండాలి. అదియే నాభిక్షేత్రము. దారంతో నాభిని మూడు భాగాలుగా విభజించాలి. దాని తొలి భాగంలో కేసరాంత వలయాన్ని,తరువాత అరక్షేత్రాంత వలయాన్ని, ఆ తరువాత నేమిక్షేత్రాంత వలయాన్ని లిఖించాలి. ఈవిధంగా మండలము ఎనిమిది వలయాలతో ఉండవలెను.ఆ వలయాలలో పసుపు, ఎరుపు, తెలుపు, శ్యామము, నలుపు అనే ఐదు రంగులతో చిత్రవర్ణ పరిపూరితము కావలెను. ఈ విధంగా మండలాన్ని ఏర్పరచి, అధివాస కార్యక్రమములనాచరింపవలెను. 16–,20

**ఇత్యేవం మండలం కృత్వా అధివాసం సమారభేత్ ।**

**అగ్నికుండ నిర్మాణవిధిః**

**పశ్చిమే మంటపే విద్వానగ్నికుండం తు కారయేత్ ॥ 21**

**హోమద్రవ్యాణి సర్వాణి విన్యసేత్సావకోత్తరే ।**

**కృత్వా చాగ్నేస్తు సంస్కారం వైష్ణవాగ్నిం చ కారయేత్ 22**

**తతశ్శిష్యం సమానీయ బధ్వా నేత్రే తు వాససా ।**

**ఆత్మనో దక్షిణే పార్శ్వే కూర్చహస్తం సమాహితమ్ ॥ 23**

**కూర్చైః స్పృశంతమాసీనం ప్రాఙ్ముఖం ద్విజసత్తమ! ।**

మండపానికి పశ్చిమ భాగంలో అగ్నికుండాన్ని ఏర్పరచి, దానికి ఉత్తరభాగంలో హోమ ద్రవ్యాలన్నీ పెట్టవలెను. తొలుత అగ్నిసంస్కారము చేసి, అగ్నిని మథింప వలెను. 21, 22 అగ్నిమథనం జరిగిన తరువాత, ఆచార్యుడు, వైష్ణవ దీక్ష తీసికొంటున్న తన శిష్యుని పిలుచుకొని, అతని కండ్లకు వస్త్రాన్ని కట్టి, తన కుడివైపున కూర్చుండ బెట్టుకొనవలెను. ఆ శిష్యుడు కూర్చను పట్టుకొని, తూర్పుముఖంగా కూర్చొనవలెను. 23

**ఆత్మనా వాసుదేవేన జితం తేన తు సంస్మరేత్ ॥ 24**

**తేన మంత్రేణ జుహుయాదాజ్యేన ద్వాదశాహుతీః ।**

**తథైవ చరుణా హుత్వా జపేదష్టాక్షరం తతః ॥ 25**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Kapinjala+Samhita**

* * *